# యేసు యొక్క ఆత్మ సంబంధమైన దృశ్యం

యేసు యొక్క మానవత్వాన్ని పరీక్షించాలంటే మనలాగ ప్రవర్తించిన మార్గాలను చూడాలి. ఏదియెలాగున్నా, దాన్ని వెనుక త్రిప్పి చూచేది సవాలుగా ఉండాలి. ఆయన జీవితం మానవ సముద్దైయున్నట్టు మనం పరిశోధింపవలసియుంటుంది. అది కష్టమైన పనియనేది విదితమే. మత్తయి 5లోని ధన్యతలను చదివేటప్పుడు యిది మనకు గ్రాహ్యమౌతుంది. సమస్యను కలిగించే విషయం ఏదైనా మన పనిని కష్టంగా చేయవచ్చు. మన సొంత మనుష్యత్వాన్ని గూర్చియే మనం నిశ్చయత కలిగియుండకపోవచ్చు. ఉదాహరణకు, ఆత్మ ప్రాణులను మనం ఎలా దృష్టించుతాం? ప్రభువైన యేసుకు ప్రాణాత్మలున్నాయి, అలాగే మనకు కూడా, ఆయన మానవత్వంలో అవి భాగాలై ఉన్నాయి? మనకును అలాగే. క్రీస్తు ప్రభువులా ఉండగోరిన క్రైస్తవుడు, ప్రాణాత్మలతో ఎలా మసలు కొంటాడు? ఈ ప్రశ్న కష్టతరమైనదని అంగీకరించక తప్పదు. నరుడుగా, యేసునందు ప్రాణాత్మల స్థానాన్ని ఎక్కువగా మనం ఎలా చూడగలం?

## ఆయన ఆత్మ సంబంధమైన స్వభావం నిర్వచింపబడింది

మొదట, ఆత్మను (*pneuma*) గూర్చియు, ప్రాణము (*psuche*)ను గూర్చియు పదార్థ రాహిత్యమైనవైయున్నట్టు మనం ఆలోచించాలి. ఆ భావంతో అవి రెండును "ఆత్మ సంబంధమైనవే." గనుక, ప్రాణాత్మలు ఒకే ఎసెన్స్‌తో కూడినవై, అంటే ఆత్మయై ఉంటుంది. ఆలాటప్పుడు మనం ఎందుకు వ్యత్యాసం చేయాలి? ఇంతకు వ్యత్యాసమేమి? ఒక దానికి బదులు మరియొకటి ఉపయోగించబడినట్టు ఉంటాయి గనుక ఈ రెండింటి మధ్య వ్యత్యాసాన్ని గమనించడం కొన్నిసార్లు కష్టంగా కన్పించవచ్చు.

ఆత్మ (*pneuma*) యందు మన అమరత్వం నిలిచియున్నట్టు మనం కనుగొంటాం. మొదటి క్రైస్తవ హతసాక్షియైన స్తెఫను ప్రార్థనను లూకా రికార్డు చేశాడు: "యేసు ప్రభువా, నా ఆత్మను చేర్చుకొనుము" (అపొ. 7:59). ప్రభువైన యేసు సిలువపై మరణిస్తున్నప్పుడు, "తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించు చున్నాననెను" (లూకా 23:46). దానికి సమానమైన హెబ్రీ పదం (*ruach*) కన్పించే కీర్తన. 31:5ను ఆయన కోట్‌చేశాడు. పాత, క్రొత్త నిబంధనలలోని దృక్పథాన్ని ఈ ఉదాహరణలు ప్రతిఫలింపజేస్తూ, "ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును" అని తెలియజేస్తాయి (ప్రసంగి

12:7బి). ఒకని ఆత్మ (*pneuma*) హెచ్చింపబడినవాని వ్యక్తిత్వంలో అమరత్వానికి చెందిన భాగమైయున్నట్టు మనం చూస్తాం.

మరోవైపు, పదార్థ రాహిత్యమైన ప్రాణం (*psuche*) కూడా ఉంది. ఏదియేలాగున్నా, ప్రాణం అనేది మానవుని హెచ్చింపబడిన స్వభావం కాదు. మానవ భావోద్రేకాలకు నిలయము లేక మార్గమైయుంది, సహజమైనది లేక జంతు సంబంధమైనది అని మనం దాన్ని పిలుస్తాం. ప్రకృతి సంబంధమైన లేక జంతు సంబంధమైన తన వ్యక్తిత్వంలోని భాగానికి ప్రాధాన్యత నిచ్చేవారిని గూర్చి యూదా మాట్లాడాడు. "అట్టివారు ప్రకృతి సంబంధులును ఆత్మ లేనివారునైయుండి భేదములు కలుగజేయుచున్నారు" అని అతడన్నాడు (19 వ). యూదా ఈ మనుష్యులను *psuchikoi*, "ప్రకృతి సంబంధమైన మనుష్యులు" అని పిలిచాడు. ప్రాణం అనేది మాంసం కాదు గనుక, యూదాగాని యితర క్రొత్త నిబంధన లేఖకులుగాని మాంసయుక్తమైన (*sarx*) ఆశలకును కోర్కెలకును లోనైయ్యే పదార్థ సంబంధంకాని స్వభావాన్ని సూచించడానికి ఈ పదాన్ని ఉపయోగించారు.

"శరీరమనేది" మర్త్యమైన (ప్రకృతి సిద్ధమైన, జంతు సంబంధమైన) మానవ భాగమైనందున, మానవ జాతిలో ఉండే మర్త్యము అమర్త్యము అనే వాటిమధ్య "యుద్ధం" లేచినందుకు ఆశ్చర్యపడనక్కరలేదు. దీనిని బట్టి, మానవునిలోని ప్రకృతి సిద్ధమైన భాగం దానంతట అదే చెడ్డదేమీ కాదు. "ఆత్మయైయున్న దేవునియందు నమ్మికయుంచడం మరచి, తన్ను తానే నమ్ముకున్నప్పుడు ఆత్మ ప్రాణములు ఒకదానితో నొకటి పొసగనివైయుంటాయి, యిర్మీయా 17:5నుండి, 2 దినవృ. 32:8."[1]

అప్పుడు, శరీరం (*soma*) ఒకటుంది. శరీరం ఆకారం. ఇది ప్రాణంలేని వస్తువులకు కూడా వర్తిస్తుంది. విత్తనాలకు సహా శరీరమున్నట్టు పౌలన్నాడు; భూ సంబంధమైన శరీరాలున్న పక్షులు, చేపలు అనేవాటిని గూర్చి అతడు ప్రస్తావించాడు; సూర్యుడు, నక్షత్రములు అనే ఆకాశ వస్తువులను గూర్చి మాట్లాడాడు (1 కొరింథీ. 15:36-41). ఈ పదం ప్రాణులన్నిటికి వర్తిస్తుంది. ఉదాహరణకు, గుర్రాల దేహాలను గురించి యాకోబు తెలిపాడు (యాకోబు 3:3).

*soma* అనేది మన మానవ దేహాలకు సహితము వర్తిస్తుంది. మన దేహము మానవత్వాన్ని ప్రదర్శించే సాధనంగా ఉంటుంది. ఏ రెండు వ్రేలి ముద్రలు ఒకే రకంగా ఉండక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వ్యక్తులుగా మన ఉనికికి మన దేహాలే నిదర్శనంగా ఉన్నాయి. దేవునిచే సృజింపబడిన జీవులుగా మనం జీవిస్తాము, ఉనికి కలిగి ఉన్నాము. మన దేహాలు భౌతిక సంబంధమైనవి. అందువలన అవి మర్త్యమైనవే. ఏదియేలాగున్నా భూమిమీద ఉన్నప్పుడు, మన ఉనికిని చాటే సాధనాలుగా అవి ఉంటాయి.

దీనినంతటిని మనస్సులో ఉంచుకొని, థెస్సలొనీకయలోని క్రైస్తవుల కొరకు పౌలు చేసే ప్రార్థనను మనం ఎక్కువగా అభినందించవచ్చు: "సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచునుగాక. మీ ఆత్మయు [*pneuma*] జీవమును [*psuche*] శరీరమును [*soma*] మన ప్రభువైన యేసు క్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను, ఉండునట్లు కాపాడబడునుగాక" (1 థెస్స. 5:23). మరో మాటల్లో, వారి ఆత్మసంబంధమైన, మానవత్వానికి సంబంధించిన,

భౌతికమైన స్వభావాలు దేవుని యెదుట నిందారహితంగా ఉండాలని పౌలు ప్రార్థించాడు.

"శరీరం" (*soma*) 148వ పేజీలో ప్రదర్శింపబడిన చార్టులో లేదు. శరీరము మన పోలిక. చార్టులోని మిగిలిన ఎలిమెంట్సన్నీ సన్నిహిత బాంధవ్యంతో పని చేసేలా యిది స్థానికమైన వ్యక్తిగతమైన పరికరమైయుంది. ఈ విధంగా మన వ్యక్తిగతమైన వ్యక్తిత్వాలను మనం వ్యక్తపరచుకొంటూ ఉంటాం.

## యేసు యొక్క ఆత్మసంబంధమైన స్వభావం ప్రదర్శింపబడింది

ప్రభువైన యేసు యొక్క మానవత్వాన్ని అభినందించడానికిగాను ఆత్మ, ప్రాణము మరియు దేహము అనే మానవత్వపు సందర్భంలో మనం ఆలోచిస్తున్నాం. ఆయన మానవత్వంలో ఈ లక్షణాలన్నీ యిమిడియున్నాయి. "మానవుడుగా ఆయన తన ఆత్మ సంబంధమైన స్వభావాన్ని ఎలా చూపించాడు?"

### ఆయన ప్రార్థనా జీవితం

ఆయన జీవితంలోని ఈ భాగం రెండు ప్రధానమైన మార్గాల్లో మనం చూస్తాం. మొదటిది, ఆయన ప్రార్థనా జీవితాన్ని గూర్చి ఆలోచన చేద్దాం. అది ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నరావతారానికి ముందును వెనుకను కుమారుడైన దేవుడే దేవుని కుమారుడు. అలాటప్పుడు, కుమారుడైన దేవుడు తండ్రియైన దేవునికి ఎందుకు ప్రార్థించాలి? కుమారుడైన దేవుడు నరుడు కూడా. దేవత్వంలో ఆయన ఎంతగా దేవుడైయున్నాడో మానవత్వంలో అంతగా మానవుడై యున్నాడు!

"యేసు (తన్ను తాను) అరణ్యములోనికి వేరుచేసికొని, ప్రార్థించాడు" అని KJV మరియు RSVలో కనుగొంటాం. "యేసు వారిని తప్పించుకొని ప్రార్థన చేయడానికి తరచుగా నిర్జన స్థలాలకు వెడుతుండేవాడు" అని NIV తరచుగా చేసే భావాన్ని సూచిస్తూ వర్తమాన కాలాన్ని తెలిపే అసమాపక క్రియ (శత్రర్థకం; present participle)లో మరియు బహువచన నామవాచకంలో తర్జుమా చేసింది. "ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యము లోనికి వెళ్లుచుండెను" అని తెలుగు తర్జుమాలో ఉంది (లూకా 5:16). ఆయన నీటిమీద నడిచి తన శిష్యులను కలిసికొనడానికి వెళ్లిన ముందటి సాయంత్రపు వేళ, ఆయన ఒంటరిగా కొండ ప్రక్కన ప్రార్థించాడు (మత్తయి 14:23). కపెర్నహోములో యింకను చీకటియుండగానే ఉదయకాలంలో పెందలకడనే ఆయన ప్రార్థించాడు (మార్కు 1:35). ఆయన తన అపొస్తులులను ఏర్పరచుకొనక ముందు ఆ రాత్రియంతయు ఆయన ప్రార్థనలో గడిపాడు (లూకా 6:12). జనులు తనను గూర్చి ఏమనుకుంటున్నారోయని తన శిష్యులను అడుగక మునుపు ఆయన ఒంటరిగా ప్రార్థించాడు (లూకా 9:18). రూపాంతరపు కొండమీదికి ఆయన వెళ్లింది ప్రార్థించడానికే (లూకా 9:28, 29). ప్రార్థనను గూర్చి తన శిష్యులకు పాఠమివ్వడానికి ఆయన రహస్యంగా ప్రార్థించాడు (లూకా 11:1).

సువార్త లేఖకులచే యిదంతా ఎందుకు వ్రాయబడింది? ప్రభువైన యేసు తరచుగా

ఏకాంతంగా ప్రార్థించాడన్న వాస్తవం మనం ఎన్నడూ ఊహించిన దానికంటే ఎక్కువ గంభీరంగా ఆయన మానవత్వానికి సాక్ష్యంగా నిలిచియుండవచ్చు.

ఒకవేళ, మన వ్యక్తిగతమైన అనుభవంలోనుండి, ప్రార్థనలేని జీవితము ఫల భరితము కానిదియు, విసర్జించబడినదియునైనట్టు మనకు తెలిసియుండవచ్చు. ప్రార్థనా విషయం ఎంతో వ్యత్యాసమైనదైయుండవచ్చు. ప్రార్థించు క్రీస్తువలె తమ జీవితాలను మల్చుకునే వారందరి స్థిరత్వానికి ప్రార్థన గట్టి పునాది రాయిగా నిలుస్తుంది. దేవునినుండి వేరుపడిన మానవ జీవితం సజీవంగా నిలిచియుండ ఎదురు చూడలేం, మరియు ప్రార్థన అనే అలవాటు ద్వారా మన ప్రేమను, పూజను, ఆధారపడడాన్ని, కృతజ్ఞతను, విన్నపాలను మనం వ్యక్తపరచుతూ ఉంటాం. తన తండ్రికి ప్రార్థించడంలో యేసు ఎల్లప్పుడు శ్రద్ధ కలిగియున్నాడు. ఆయన మనకు మాదిరియైయున్నాడు.

ప్రభువైన యేసు యొక్క ప్రార్థనలలోని విషయం మనకు తెలుపబడినప్పుడు, స్తుతించడానికిని, ఆనందించడానికిని, కృతజ్ఞతలు తెలుపడానికిని, కన్నీళ్లు విడవడానికిని మనం కదిలించబడతాం. పేతురుతో ప్రభువు తెలిపిన విషయంలోని ప్రభావాన్ని ఆగి ఆలోచించు: “నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని ...” (లూకా 22:32ఎ). లేఖనాల్లోని విశేషమైన ప్రతిపాదనలలో యిది ఒకటైయున్నా, నీ కొరకును వ్యక్తిగతంగా ప్రార్థనయందు ప్రభువు విజ్ఞాపన చేయుచున్నాడనడానికి యిది చాలిన రుజువైయుంది. మానవత్వానికి అది ఎంతటి అద్భుతమైన ప్రత్యక్షతయైయుంది! ఇతరుల నిమిత్తము మనం ప్రార్థించుటలో, దేవుని కరుణాహస్తపు కృప, ప్రేమ, క్షమాపణ, బలము అనే దానిక్రింద వారిని మనం నిలుపుతాం. మనం చేయునట్టుగా, ప్రభువువారు కూడా వ్యక్తులకొరకు తన తండ్రికి ప్రార్థించాడు. ప్రార్థన నిజమైన మానవత్వానికి నిజంగానే రుజువైయుంటుంది.

యోహాను 17వ అధ్యాయం యేసు చేసిన ప్రార్థన యొక్క విస్తృత రికార్డ్ అయ్యుంది. అది పొడవులోనే విస్తరించింది కాక, దాని ఉద్దేశంలో కూడా విస్తరించినదైయుంది. ఆయన తన కొరకును, తన అపొస్తలుల కొరకును, వారి మాటలద్వారా తనయందు విశ్వసింపబోయే వారందరి కొరకును ప్రార్థించాడు. పేతురు నిమిత్తము ఆయన చేసినట్టే, వారి “నమ్మిక తప్పిపోకుండునట్లు” విశ్వాసులందరి నిమిత్తము ప్రభువు ప్రార్థన చేస్తున్నాడా? (లూకా 22:31, 32 చూడు.) క్రీస్తులో ఉన్న మన సహోదరుల నిమిత్తము నిరంతరం యిది మన ప్రార్థన కాదా?

ప్రభువు యొక్క ప్రార్థనా అలవాటునుబట్టి మరి ఎక్కువగా చెప్పవచ్చు, చెప్పదగును, చెప్పబడును. గెత్సేమనేలోను, సిలువమీదను ఆయన చేసిన ప్రార్థనలు మరి ఏ యితరమైన దానికంటెను వివరముగా ఆయన మానవత్వాన్ని విశదపరచుతున్నాయి.

**కల్వరియొద్ద ఆయన మరణం**

టి.వి.లో ఎడ్యుకేషనల్ ప్రోగ్రాం చూచినంత తేలికగా ప్రభువు యొక్క గెత్సేమనే అనుభవాన్ని మనం చదువవచ్చు, బలీయమైన సపోర్టులను మనము గమనించవచ్చు.

దాన్ని తెలియజేసే వారి టెక్‌నిక్స్‌ను మనం అభిమానించవచ్చు. వారి “నటనా” సామర్థ్యము చేత మనం ప్రభావితము కూడా కావచ్చు. అవును, నిజమే. మనం నేర్చుకోవలసిన పాఠం ఉంది, కాని నిజమైనదిగా దాన్ని మనం చూడలేం. అది కేవలం తెలిపేదే అయ్యున్నట్టు దాన్ని మనం చూడగలం. గెత్సేమనేలో బోధకులకు బోధకుడైయున్న ప్రభువు మరో పాఠాన్ని కేవలం తెలియజేస్తున్నాడా? మన సమస్యలు దేవుని సన్నిధికి కొనిపోయినట్లయితే ఆయన మనకు విముక్తి ప్రసాధిస్తాడని మాత్రమే ప్రభువు బోధిస్తున్నాడా? లేదు! ఆయన ప్రార్థించక ముందు, “యేసు – మరణమగునంతగా నా ప్రాణము బహు దుఃఖములో మునిగియున్నది” అని అన్నాడు. ఆయన ప్రార్థిస్తుండగా “నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగిపోనిమ్ము” అని అన్నాడు. వేదన పడి మరింత ఆతురతగా ప్రార్థనచేయగా “ఆయన చెమట, నేల పడుచున్న గొప్ప రక్తబిందువులవలె ఆయెను.” “అయినను నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించునుగాక” అని కూడా ఆయన ప్రార్థించాడు (మత్తయి 26:36–45; మార్కు 14:32–40; లూకా 22:39–46).

తోటలో ప్రభువు “యాక్టింగ్” చేయడంలేదు. ఆయన వేదన నిజమైనది. సిలువ వేచి ఉంది, తన జీవితంలో బహు కష్టమైన పోరాటంలో ఆయన దిగియున్నాడు. మంచి చెడ్డలకు మధ్య కాస్మిక్ యుద్ధం ఆయన చేయవలసియుంది. ఆయన “స్వయంగా కాని” అదృశ్య రూపంగా పోరాడటం లేదు. ఈ పందెం “నరుడుగా” యేసు అనే వ్యక్తి అపవాదితో పోరాడతాడు! యేసు అను నరునియందు తండ్రియైన దేవుడు మహా గొప్ప విమోచనా సంకల్పాన్ని కేంద్రీకృతం చేసియున్నాడు. గెత్సేమనేలో ఆ సంకల్పము అడ్డుగా తిరిగిందా? ప్రభువైన యేసు ఆ శోధనకు లోబడి “ఆ పాత్రను” పోగొట్టుకోబోతాడా?

ఈ భయానకమైన దృశ్యాన్ని మనం చూస్తూ ఉండగా, బలమైన మానసిక స్వయం క్రమశిక్షణను, ఉపయోగించుకొనక పోయినట్లయితే, ప్రభువు వేదన యొక్క ప్రాథమిక కారణమునుండి మనం వక్ర మార్గానికి తొలిగించబడతాం. ఏదో ఒకటి అక్షరార్థంగా త్రాసులో వ్రేలాడుతోంది. అత్యధికమైన పోరాటం ముందుకు సాగుతుంది. సాతానుపై ప్రభువునకు ఆధిక్యం ఉండడానికిగాను యేసు యొక్క మానవత్వం దేవత్వంగా మార్చుకోలేదు. ఎలాగంటే, దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు (యాకోబు 1:13); నరులైతే శోధింపబడతారు. యేసు శోధింపబడ్డాడు. యేసు నరుడుగా ఉన్నాడు. నరులముగా మనం మన యుద్ధాలను ఎలాగు జయిస్తామో అలాగే ఆయన నరుడుగా యుద్ధాన్ని జయించాడు. మనం ఒకవేళ జయించినట్టయితే, తండ్రికి ఆసక్తితో ప్రార్థన చేస్తూ, ఆయన శక్తియందును, ఆయన కాపుదలయందును మనం నమ్మికయుంచినందుననే అది జరుగుతుంది (1 కొరింథీ. 10:13).

ప్రభువైన యేసు తన నిజ మానవత్వాన్ని గెత్సేమనేలోను సిలువమీదను ప్రదర్శించాడు. ఆయన మానవత్వాన్ని తన తండ్రి ప్రియముగా ఎంచినట్టు మనమును ఎంచగలిగినట్టయితే, ఆయన దేవుడైనందున జయించాడని చెప్పి దానిని ఆయన వద్దనుండి మనము దొంగిలించక యుందుము. ఆయన ప్రార్థనలు యథార్థమైనవి. తండ్రి ఆయనతో కూడా ఉన్నాడు. “ఆ గిన్నెను” తన వద్దనుండి తొలిగించడాన్ని బట్టి తండ్రి ఆయన

ప్రార్థనలకు జవాబు యివ్వలేదుగాని, తన తండ్రియొక్క చిత్తాన్ని ప్రభువైన యేసు శరీరమందు నెరవేర్చేలా ఆయనను బలపరచాడు (లూకా 22:43). అందువలన, “తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా?” అని ప్రభువు నిశ్చయంగా చెప్పాడు (యోహాను 18:11బి).

ప్రభువైన యేసు అరణ్యములో సాతానుచేత శోధింపబడినప్పుడు వానిమీద ఆయన విజయాన్ని సాధించాడు. గెత్సేమనేలో ఘోరమైన పోరునందు వానిని జయించాడు. విను వింతయైన విధానంలో, కల్వరియందు ఆయన మహా ఘనమైన విజయాన్ని సాధించాడు. ఆయన తానే బోధించినట్టుగా, “తన ప్రాణము దక్కించుకొనువాడు దాని పోగొట్టుకొనును గాని నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును” (మత్తయి 10:39). గెత్సేమనేలో – “తన ప్రాణాన్ని దక్కించు కొనడానికి” ప్రభువు శోధింపబడ్డాడు – అయితే ఆయన దానిని “నిరాకరించాడు.” దానికి బదులు, సిలువమీద మనకొరకు ఆయన తన ప్రాణాన్ని పోగొట్టుకున్నాడు.

ఈ ఆలోచన ఎన్నడూ నీలోనుండి పోకూడదని నేను మనవి చేస్తున్నాను. రక్షణకు యిది కీలకమైనది. యేసు నిజంగా మనిషికాకపోయినట్లయితే, ఆయన మానవత్వం ఏదో యొక రీతిలో నిజం కానట్టయితే, కేవలం ఆయన ప్రత్యక్షమైతేనో లేక అలాటి వేషమే వేసికొంటేనో, సువార్తలలోని రూపం భూ సంబంధమైనది కాకుంటేనో, దేవదూతగా దర్శనమిస్తేనో, మానవ రూపులో ఉన్న డెమీగాడ్ అయ్యుంటేనో, విమోచనా సిద్ధాంతమంతా నేలను కూలిపోతుంది. యేసు యొక్క సంపూర్ణమైన మానవత్వాన్ని హత్తుకొనియుండు![2]

---

సూచనలు

[1]Edmond Jacob, *“psuche,”* in *Theological Dictionary of the New Testament,* ed. Gerhard Friedrich, trans. and ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 9:630. [2]James S. Stewart, *The Strong Name* (Grand Rapids, Mich.: Baker, 1972), 76.